# వారాహి దర్శని

వారాహిదేవి త్రైలోక్యజనని, పరాదేవత - శ్రీమహావిష్ణువు అవతారమయిన యజ్ఞ వరాహ స్వామి యొక్క స్త్రీ శక్తి - లక్ష్మి,విష్ణు,శివ స్వరూపమైన త్రిగుణాత్మిక.

వారాహిదేవిని సప్తమాతృకల్లో పంచమిగా శైవులు, శాంతస్వరూపి అయిన మహాలక్ష్మిగా వైష్ణవులు, తాంత్రిక దేవతగా శాక్తేయులు ఆరాధిస్తారు. బౌద్ధులకామె అభిమాన దేవతైన వజ్రయోగిని -వజ్రవారాహి.

## శ్వేత లక్ష్మి వరాహి :

వారాహి నిత్యోపాసకులైన శ్రీ పురుషోత్తమ్ గౌడ్(దాసానంద,రేగొండస్వామి) కు 1999 లో శ్వేతవారాహిమత - ప్రసన్న లక్ష్మీ రూపంలో(వరాహముఖి -వొక చేత కమలం, రెండవ చేయి అభయాస్తముద్ర) దర్సనమిచ్చి, రేగొండలో దేవాలయం నిర్మించి ఈరూపంలోనున్న తనవిగ్రహాన్ని ప్రతిష్టించమని ఆదేశమిచ్చింది. అప్పటినుండి దాసానంద మహావారాహిని శ్వేత లక్ష్మి వరాహిగా ఆరాధించుతున్నారు.౨౦౧౩లో రేగొండ, వరంగల్ జిల్లా (ఆ.ప్ర)లో ఆలయనిర్మాణం చేసి శ్వేత లక్ష్మి వరాహిమాతను ప్రతిష్టించారు. సంపూర్ణ ఆంధ్రదేశంలో ఈరూపంలోనున్న మహావారాహియొక్క ప్రప్రధమ దేవాలయమిది ..

## పురాణాలలో,శాస్త్రాలలో,శాశనాలలోని వరాహి వర్ణన :

### వారాహి ఆవిర్భావం

దేవీమాహాత్మ్యంలో మార్కన్డేయపురాణంలోని దుర్గాసప్తశతి - శుంభ,నిశుంభులనే రాక్షసుల సంహారణకై శ్రీచండీమాత సహాయార్ధం సప్తమాతృకల ఆవిర్భావం - బ్రహ్మ, శివ, షణ్ముఖ, విష్ణు, యజ్ఞ వరాహ (మహావిష్ణువు యొక్క వరహావతారం), నరశింహ (మహావిష్ణువు యొక్క నృశింహావతారం) మరియు ఇంద్రుల శక్తులనుంచి జరిగిందని తెలియచేస్తుంది.

వీరిలో పంచమ మాతృకైన వారాహి - యజ్ఞ వరాహస్వామినుంచి ఆవిర్భవించిన మాతృకా శక్తి:

**"యజ్ఞ వరాహ మతులమ్ రూపమ్ య భిభ్రతో హరె:**

**శక్తి హి సా ఆప్యయయౌ తత్ర వారాహీమ్ భిభ్రతో తనుమ్"**

ఈమె వరాహముఖి - ఖడ్గ, చక్రాయుధధారియై శత్రుసంహారంచేసింది, ఈమెనందుకే "పంచమి" అనికూడా అంటారు.

వామన పురాణానుసారం సప్తమాతృకలు జగజ్జనని శరీరంలోని వివిధాంగాలనుంచి ఆవిర్భవించారని -

ఆవిధంగా శ్రీచండికామాత వీపునుంచి వారాహి ఆవిర్భవించిందని చెబుతుంది.

వారాహి ఆవిర్భవాన్ని వరాహపురాణం మరోలా వర్ణిస్తూ - ప్రతీమాతృకా వేరొక మాతృకనుంచి ఆవిర్భవించింది - ఆవిధంగా మాతృకవైష్ణవినుంచి వారాహి వెలశిందని, శేషనాగవాహినని తెలియచేస్తుంది.

మత్స్య పురాణనుసారమ్ శివుడు - అంధకాశురుడనే రాక్షసుడిని వధించటానికి వారాహినిని, ఇతర మాతృకలను శృష్టించాడని వర్ణిస్తుంది.

## వరాహిదేవి మహిమ

మార్కన్డేయపురాణం - వరాహి ఉత్తరదిషానుశాసినిగా వరదాయినిగా మహిషవాహినిగా వర్ణిస్తుంది. దేవీపురాణం వరాహిమాతను వరాహజనని మరియు కృతాంతతనుసంభవిగా చెబుతుంది.

శాస్త్రాలు మాతృకాశక్తులు మానవుల శరీరంలోవుంటాయని చెపుతాయి. వారాహి స్థానం -నాభి. ఈమె మణిపూర, స్వాధిష్టాన, మూలా చక్రాలను శాసిస్తుంది. మానవుల దుష్ట స్వభావాలైన - కామ, క్రూధ, లోభ, మద, మోహ, మాత్సర్య, అసూయలను నియంత్రిస్తుంది.

కొన్ని గ్రంధాలలో ఈమెను వైవస్వతి, యమునిశక్తిగా కపాలధారిగాను పంచముక్తులైన - సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్య, కైవల్యాలలో – కైవల్యముక్తిని ప్రసాదించే కైవల్యపురాణిగా విశదీకరింపబదింది.

ఒక శిలాశాశనానుసారం వరాహి-వాగ్దేవత. లలితా సహస్రనామస్తోత్రంలో వారాహి - విశుక్రుడనే

రాక్షసుడిని సంహారించిందని వర్ణింపబడింది -" విసుక్ర ప్రాణహరణ వారాహీ వీర్యనందితా " (30వ స్తోత్రం).

తాంత్రికగ్రంధమయిన "వరాహి తంత్ర" లో మహావారాహియొక్క పంచ రూపాలు వర్ణింపబడ్డాయి - చండవరాహి, కృచ్చవారాహి, స్వప్న/శ్వేతవారాహి, మహీవారాహి(భైరవి) మరియు మత్స్యవారాహి. వారాహిదేవిని త్రినేత్రిగా దశమహావిద్యలలో కమలవిద్యగా చెబుతారు.

## వారహి రూపవర్ణన :

వారాహిదేవివిగ్రహమ్ – మానవాకారంలో- వరాహ ముఖి , రెండు, నాలుగు లేదా ఆరుచేతులతో – కూర్చుని లేదా నిలబడివున్న రూపములో లేక నృత్యభంగిమలో వుంటుంది.

వరాహిదేవిని మహిషవాహినిగా కాని పద్మపీఠం మీద ఆశీనురాలుగా కాని చిత్రిస్తారు. ఆమె ఇతరవాహనాలు - శేషనాగు, సింహము, గరుడుడు.

వామన పురాణంలో మేస్ మరియు చక్రధారిగా శేషనాగు మీద ఆశీనఆయినట్లు, అగ్ని పురాణంలో - గద, శంఖ, కరవాల , అంకుష ధారిగాను వర్ణింపబడింది.

మంత్రమహోదధి వారాహిని - కరవాలము, డాలు, పాశము మరియు గోడ్ ధరించిన చారుబాహువుగా చెబుతుంది.

వైష్ణవ సమ్ప్రదాయ శిల్పాలలో ఈమెను - శంఖ, చక్ర, గద, పద్మ ధారిగా చూపుతారు.

మత్స్య వరాహి రూపం ప్రత్యేకంగా - రింగులుతిరిగిన శిరోజాలతో , తాంత్రిక శాక్తేయ సంప్రదాయానుసారం రెండుచేతులలో మత్స్య, కపాలలు ధరించినదిగా, మహిషి లేదా శవ వాహినిగా చిత్రించబడుతుంది. కొన్నిచోట్ల "జంబిని" అనే అశ్వాన్ని అధిరోహించివున్న రూపంలో దర్శనమిస్తుంది.

## వరాహి ఆరాధన

శాక్తేయులు వారాహిని రాత్రిదేవతగా కొలుస్తారు-ఈమె వారికి ధూమ్రవారాహి, ధూమావతి - సూర్యాస్తమయం తరువాత, సూర్యోదయాత్పూర్వం మాత్రమే పూజచేస్తారు తాంత్రికపద్ధతిలో. ఈ సంప్రదాయంలోనే వారణాశిలో వారాహిని పాతాళభైరవిగా పూజిస్తారు. శాక్తేయులీమెను శ్రీలలితాత్రిపురసుందరియొక్క సైన్యానికి సర్వసైన్యాధ్యక్షురాలు-దండనాయిక/ దండనాథగా కొలుస్తారు. శాక్తేయశ్రీవిద్యా సంప్రదాయంలో వారాహి-పరావిద్యగా నమ్ముతారు. ఈమెను ప్రసన్నంచేసుకోడనికి ౩౦యంత్రాలు, ౩౦మంత్రాలు చెప్పబడ్డాయి.

విశాలాంధ్రలోని తెలంగాణా ప్రాంతాలలో వరాహిమాతను- భూలక్ష్మి, శీతలామాతగా ఆరాధిస్తారు, ఈమె సాధారణ మానవరూపాన్ని గ్రామదేవతగ కొలుస్తారు, ప్రతీ గ్రామదేవతా విగ్రహప్రతిష్టలో వరాహిబీజాక్షరయుక్తమైన యంత్రాన్ని వాడతారు. ఆంధ్రాలో వారాహిని సప్తమాతృకలైన - బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండాలలో పంచమ మాతృకైన వారాహిగా పూజిస్తారు - ప్రత్యేక ఆరాధనలు లేవు.

తమిళనాడులో మహావరాహిని మంత్రకాళిగా పూజిస్తారు, ఈతల్లి అనుగ్రహం - దృష్టిదోషాలు,శత్రువులుచేసే దుష్టప్రయొగాలు తొలగిస్తుంది, దుర్ఘటనలనుంచి, అనారోగ్యాలనుంచి కాపాడి దీర్ఘాయువు, ధనసంపద కలుగిస్తుందని నమ్ముతారు. వరాహిమాతను ప్రసన్నంచేసుకొడనికి వరాహిమూలచండీహోమం చేస్తారు, అనుగ్రహప్రాప్తికి వారాహిఅనుగ్రహాష్టం, శత్రువులమీద విజయానికి వారాహినిగ్రహాష్టకం పారాయణ చేస్తారు.

కర్ణాటకాలోని బెంగుళూరులో- కుమార్ మామగారి స్వగృహమే మహావారాహి ఆలయంగా - శ్రీలలితాంబికా ప్రతిరూపాలు - శ్రీరాజమాతంగి, శ్రీమహావరాహిలను లక్ష్మి-సరస్వతులుగా ఆరాధిస్తారు. అనేకమంది భక్తులకిక్కడ వరాహిమాత సామీప్యానుభూతి కలిగింది, వరాహిదేవి అనుగ్రహం లభించింది, వివరాలను – www.varahibangalore.org లో చూడచ్చు.

## వివిధప్రాంతాలలోని వరాహిమాత దేవాలయాలు.

తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలో వరాహిదేవిని విశేషంగా ఆరాధిస్తారు అందుకనే యీరాష్ట్రాలలో వరాహిమాత ప్రధాన దేవతగావున్న ప్రాచీన దేవాలయాలు చాలాచోట్లవున్నాయి.

ఒరిస్సా: కోనార్క్ కు 14 కిమీలో వున్న చౌరాశి అనే వూరిలోని 9వ శతాబ్దపు మత్స్యవారాహి ఆలయం చాలా ప్రశిద్ధిచెందినది. ఇక్కడ అమ్మవార్ని తాంత్రికాచారలతో పూజిస్తారు, ఈ ఆలయం పూరీజగన్నాధ్ దేవాలయనికి అనుబంధితమైవుంది. రాష్ట్రరాజధాని భువనేశ్వర్లోకూడ ప్రముఖమైన వారాహిఆలయంవుంది. మరిన్ని వివరాలకు – www.orissa.gov.in చూడచ్చు.

ఉత్తరప్రదేశ్: ఇక్కడ కొన్నిప్రాంతాల్లో వరాహిని పాతాళ బైరవిగా కొలుస్తారు. గోండాజిల్లాలోవున్న ఒకప్రాచీన వరాహిఆలయంలొ వరాహిదేవిని ఉత్తరీ భవాని పేరుతో ఆరాధిస్తారు.

తమిళ్ నాడు : తంజావూరులోని ప్రాచీన బృహదీశ్వరాలయంలొ మహావరాహి ఉపదేవాలయంవుంది. ఈ ఆలయంలో వరాహిమాతకు ఆషాడ నవరాత్రోత్సవాలు విశేష భక్తిశ్రద్ధలతో జరుపుతారు. అమ్మవారిని తొమ్మిదిరోజులూ - రోజుకొక ప్రత్యేకాలంకారంతో తీర్చిదిద్దుతారు.

చెన్నైలోని వేదాంతంగల్ దగ్గర వరాహిమాతకు పెద్దదేవాలయ నిర్మాణం జరుగుతోంది.

మహావరాహిమాత సన్నిధి మరొకటి -కోయంబత్తూర్ లోని పీలమేడులోవుంది. ఈ ఆలయం శ్రీవరాహిమంత్రాలయంట్రస్ట్ నిర్వాహణలోవుంది. ఇక్కడ వరాహిదేవిని దండనాథ, వార్తాళిగా ఆరాధిస్తారు. పౌర్ణమి వరాహిమాత అరాధనకు పవిత్రమైనరోజు, ఈరోజు విశేష పూజలు చేస్తారు.

ఇవేకాక వెల్లూర్ జిల్లా ఆర్కాట్లోని ఆలయంకూడ వరాహిదేవి దేవాలయాల్లొ ముఖ్యమయినది. వివరాలకు- www.varahi.org ; www.mahavarahi.org చూడచ్చు.

గుజరాత్ : అహమ్మదాబాద్ లోను మరికొన్ని పట్టణాలలో వరాహి అలయాలున్నాయి. దధనా అనేగ్రామంలో వరాహిదేవిని - "దధనియా" అనేపేరుతో కొలుస్తారు. ఈమెనిక్కడ గోత్రదేవిగా భావిస్తారు.

రాజస్థాన్ : 900 సంవత్సరాల పురాతన వరాహిఆలయం జైపూర్లోని అంబెర్లోవుంది, ఈ దేవాలయము చాలా ప్రసిద్ధిచెందినది.

ఆంధ్ర ప్రదేశ్ : ఆంధ్రాలో వారాహిని సప్తమాతృకల్లోని పంచమ మాతృకైన వారాహిగా పూజిస్తారు - ప్రత్యేక దేవాలయాలు, ఆరాధనలు లేవు. ఆంధ్రాలో ప్రప్రధమ వరాహిఆలయం - శ్వేత లక్ష్మి వరాహిమాత ప్రధానదేవతగా - వరంగల్ జిల్లా, రేగొండ మండలంలోని రేగొండగ్రామంలో శ్రీవిశ్వామిత్ర ఆనందనాధ యోగశ్రమం అనే సంస్థద్వారా శ్రీరేగొండస్వామి నిర్మించారు, 2013 ఉగాది పర్వదినాన వరాహిమాత విగ్రహప్రతిష్ట జరిగింది.

## విదేశాలలో వరాహి ఆరాధన :

నేపాల్ : ఇక్కడి బహుప్రసిద్ధ బారహి(వారాహి) ఆలయం - ఫేవాసరస్సుమధ్య నిర్మింపబడింది,అమ్మవారు మత్స్యవరాహిరూపంలో వుంటుంది- ఈమెను దుర్గాదేవి అవతారంగా భావిస్తారు, పెద్దమ్మ(అజిమా)గా ఆరాధిస్తారు. వివరాలు - www.nepal.com/religious-sites/barahi-temple/ లో చూడచ్చు.

యునైటెడ్ స్టేట్స్ : దేవి వరాహి అంబిక విగ్రహాన్ని-పరాశక్తిఆలయం,పాంటియాక్, మిచిగన్ 2005 లో ప్రతిష్టించారు. దేవి వారహి అంబిక హోమం ప్రతీ అమావాస్యకు చేస్తారు. https://www.parashakthitemple.org/vaarahi.aspx - చూడండి